# బీమాతో పేదలకు ఎంతో మేలు

**గుర్ల, న్యూస్‌టుడే:** ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన పేదలకు వరం అని లీడ్ బ్యాంకు మేనేజరు వి.వి.రమణమూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని ఆనందపురంలో గుర్ల డీసీసీబీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి సురక్ష బీమా కూడా ఉందన్నారు. వీటిలో చేరడం ద్వారా కుటుంబ పెద్దకు ప్రమాదం సంభవించి, మరణించినా బీమా లభిస్తుందని చెప్పారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, దీని పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డీసీసీబీ జీఎం సత్యనారాయణ మాట్లాడుతూ.. తమ బ్యాంకు ద్వారా అన్ని రకాల సేవలు అందిస్తున్నామన్నారు. ఏజీఎం శ్రీనివాసనాయుడు, గుర్ల మేనేజరు హరికేశవరావు, సర్పంచి మీసాల సత్యవతి పాల్గొన్నారు.